




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 07 అక్టోబర్ 2025


## ఉత్కంఠ భరితంగా మారిన
# స్థానిక సంస్థల ఎన్నికలు

### బీసీ రిజర్వేషన్ 42%తో మొత్తం 69% రిజర్వేషన్లు 8వ తేదీ హైకోర్టు తీర్పు కీలకం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలు ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ప్రభుత్వం జారీ చేసిన జీవో ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, మొత్తం రిజర్వేషన్లను 69 శాతానికి పెంచింది. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లు చట్టబద్ధమైనవేనా అనే ప్రశ్న హైకోర్టు ఎదుట నిలిచింది.ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల కాగా, ఈనెల 9వ తేదీ నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. 8వ తేదీన హైకోర్టు రిజర్వేషన్ అంశంపై తీర్పు ఇవ్వబోతోందనే నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది

మిగతా 2 లో..

# పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ల్యాబ్లో పరీక్షల వివరాలను ఆరా

మిగతా 2 లో..

# స్మశానంలో వ్యర్థాల పారబోత

- దొరుకుతే నేరస్తుడు... దొరకకపోతే దొర
- అర్ధరాత్రి స్మశానంలో ఘాటైన వాసనలు...
- రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు...
- కిష్టారెడ్డిపేట స్మశాన వాటికలో వ్యర్థాల డ్రమ్ములు..
- తగలబెట్టి వెళ్లిన దుండగులు...
- చుట్టుపక్కల ఐదు కిలోమీటర్లకు వ్యాపించిన పొగ..
- పిసిబి అధికారుల నిర్లక్ష్యం....
- నిత్యం పరిశ్రమలతో గ్రామాల ప్రజలు ఇబ్బందులకు... గురవుతున్నారు..



2 లో..

## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా
# నిర్వహించాలి

- పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్
- జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ
- మాస్టర్ ట్రైనర్ లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ,
- ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు, జడ్పీటీసీ ఆర్ ఓలు , ఎంపిటిసి ఆర్ ఓ లు , క్లస్టర్ అధికారులు ,డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు, ఎంపీఓల కు ఎన్నికల నిర్వహణపై మాస్టర్



మిగతా 2 లో..

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
# మాజీ మంత్రివర్యులు హరీష్ రావు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం వచ్చారు. ... సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో హరీష్ రావు కి ఘన స్వాగతం పలికారు. .. నియోజకవర్గ కార్యకర్తలతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావు కలిశారు. . ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని, మాజీ మంత్రి హరీష్ రావు ని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం తో సత్కరించారు. ..



మిగతా 2 లో..

# స్మశానంలో వ్యర్థాల పారబోత



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ స్మశాన వాటికలో రాత్రి 9 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు,పరిశ్రమలకు చెందిన కొందరు దుండగులు వ్యర్థాల డ్రమ్ములు తీసుకువచ్చి స్మశానంలో డంపు చేసి నిప్పంటించి వెళ్లిన ఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు పరిశ్రమలకు చెందిన వ్యర్థాలను తీసుకువచ్చి కిష్టారెడ్డిపేట్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్ స్మశాన వాటికలో డ్రమ్ములతో ఉన్న వ్యర్థాలను తెచ్చి నిప్పంటించి వెళ్లిన ఘటన చాలా దురదృష్టకరమని గ్రామస్తులు తెలిపారు. నిత్యం వాహనాలు తిరిగే సర్వీస్ రోడ్లో ఉన్న స్మశాన వాటికలో వ్యర్థాలు డంపు చేసి నిప్పంటించి వెళ్లడంతో , చుట్టుపక్కల ఐదు కిలోమీటర్ల వరకు పొగ వ్యాపించి, వాహనదారులు ప్రయాణికులు వాంతులు, విరోచనాలు చేసుకున్నారు. కిష్టారెడ్డిపేట్ గ్రామం స్మశాన వాటికకు ఆనుకొని ఉండగా గ్రామస్తులు,వృద్ధులు చాలా ఇబ్బందులకు గురయ్యారని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే గ్రామస్తులు అగ్నిమాపక అధికారులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.పిసిబి అధికారుల తీరే సపరేటు అంటున్న గ్రామస్తులు... నిత్యం పరిశ్రమలను విజిట్ చేస్తూనే, ఉన్నాం అని పొంతన లేని సమాధానం చెబుతున్నారు.నిత్యం కాలుష్యంతో సహవాసం చేస్తున్న గ్రామాల ప్రజలు, గాటైన వాసనతో కళ్ళ మంటలు ఏర్పడుతున్న కానీ కనికరం లేని పిసిబి యంత్రాంగం, కాలుష్య కసారంగ మారిన చెరువులు కుంటలు, ఏ ఒక్క పరిశ్రమను ఇప్పటివరకు సీజ్ చేయని పరిస్థితి పటాన్ చేరు నియోజకవర్గంలో నెలకొంది. పటాన్ చేరు నియోజకవర్గం అంటేనే గుర్తొచ్చేది పారిశ్రామిక ప్రాంతం, వందల పరిశ్రమలు ఉన్నాయి, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు నిత్యం పరిశ్రమలతో సహజీవనం చేస్తున్నారు. నియోజకవర్గంలో నిత్యం పరిశ్రమల పేలుడు దాటికి వందలాది కార్మికులు సజీవ దహనం అయినా సంఘటనలు ఎన్నో చూసాం అని వారు తెలిపారు. నిత్యం కాలుష్య రాక్షసిని వదులుతున్న పరిశ్రమలపై కోరాడ రులిపించని పీజీబీ యంత్రాంగం, ఎందుకు అని ప్రశ్నిస్తున్న, గ్రామాల ప్రజలు, వర్షాలు పడడంతో వర్షపు నీటిలో వ్యర్థాలను వదులుతున్న గాని పిసిబి అధికారులు వచ్చి శాంపిల్ సేకరించి పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని కల్లబొళ్ళు మాటలు చెప్పి తప్పించుకుంటున్నారు. పరిశ్రమలు ఇచ్చే ముడుపులకు అలవాటు పడి, గ్రామాల ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న, పిసిబి యంత్రాంగమని మండిపడుతున్నారు నియోజకవర్గ ప్రజలు,ఇలాంటి అధికారులపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నారు.

## ఉత్కంఠ భరితంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

. కోర్టు 50 శాతం పరిమితిని పాటించాలనే ఆదేశం ఇస్తుందా? లేక ఇప్పటికే ప్రభుత్వం చేసిన ప్రకటనను కొనసాగించనిస్తుందా? అనే అంశంపై చర్చ నడుస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల జోరు, ప్రచారం ఉధృతంగా కొనసాగుతుండగా, ప్రతి ఒక్కరి చర్చలో "ఎన్నికలు జరుగుతాయా? వాయిదా పడతాయా?" అన్న ప్రశ్నే ప్రధానంగా మారింది. సోషల్ మీడియాలో హైకోర్టు తీర్పు, రిజర్వేషన్ల శాతం, రాజకీయ పార్టీల వ్యూహాలపై పోస్టులు వైరల్ అవుతున్నాయి.ఒకవేళ హైకోర్టు రిజర్వేషన్లను రద్దు చేస్తే లేదా ఎన్నికలను వాయిదా వేస్తే, ఇప్పటికే ప్రచారంలో ఉన్న అభ్యర్థుల పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన ఆశావహుల్లో వ్యక్తమవుతోంది. మరొకవైపు, కోర్టు తీర్పు అనుకూలంగా వస్తే, 9వ తేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ ఊపందుకునే అవకాశం ఉంది. రాజకీయ వర్గాలు, అభ్యర్థులు, ప్రజలందరిలోనూ ఒకే ప్రశ్న %-% "ఎనిమిదో తారీఖు హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో?" అన్నదే. రాబోయే 24 గంటలలో రాష్ట్ర రాజకీయ పటంలో పెద్ద మార్పులు సంభవించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

## పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

తీశారు. మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి రాపిడో టెస్టులు తప్పనిసరిగా చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రెగ్నెన్సీ మహిళలకు హెచ్ఐవి సిఫిలియస్ టెస్టులు చేయాలి. ప్రతిరోజు టెస్టుల వివరాలు స్టాక్ వివరాలు రిజిస్టర్లో పొందుపరచాలి.మెడికల్ స్టోర్ లో మందులు పరీక్షిస్తూ కాలం చెల్లిన మందులు వాడకూడదని,టెస్టులకు సంబంధించిన అన్ని పరికరాలు పిహెచ్సి లో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను హెచ్చరించారు.కుకునూరుపల్లి పిహెచ్సిలో 108 అంబులెన్స్ ఉండాలని డిఎం అండ్ హెచ్ఓ కు ఫోన్ ద్వారా హెచ్చరించారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడారు ు ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్ధవంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని,విత్ డ్రా, గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించాలని నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులకు నోడల్ అధికారులకు మండల స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని ,ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.



### ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : పరితోష్ పంకజ్, జిల్లా ఎస్పీ

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బంది ని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి పి ఓ సాయి బాబా , ఆర్ ఓ లు , ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు ,

# ఉన్న వాళ్లతో పార్టీని కాపాడుకుందాం

## మోసం చేసేటోళ్లు కాదు.. పని చేసేటోళ్ళు కావాలి బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిజెపి నేతలు



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇటీవల బిఆర్ఎస్ లో చేరిన వాళ్ళను విడిచిపెట్టి... ఉన్న వాళ్లతో పార్టీని కాపాడుకుందామని బిజెపి మండల అధ్యక్షుడు మల్లేష్, మాజీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ లు అన్నారు. సోమవారం నాడు మండలంలోని వడ్డీ గ్రామంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ అనేది ప్రజల పార్టీ.. అందుకే మూడుసార్లు దేశ ప్రజలు బిజెపికి పట్టం కట్టి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేశారని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అందించాల్సిందే పోయి.. బిజెపిలో ఉంటూ మోసం చేసే నాయకులు తమ పార్టీలో ఉండనవసరం లేదని తేల్చి చెప్పారు. అలాంటి నాయకులే ఇటీవల బీజేపీ నుంచి బి ఆర్ ఎస్ లో చేరారని గుర్తు చేశారు. అలాంటి నాయకులు పార్టీలో ఉన్నంత సేపు.. పార్టీకి నష్టమే కానీ లాభం లేదన్నారు. బిజెపిలో ఉన్నంత గుర్తింపు ఇతర ఏ పార్టీలో ఉండదని, పార్టీని మారిన నాయకులకు త్వరలో తెలిసి వస్తుందని అన్నారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలో జడ్పిటిసి స్థానాన్ని బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీకి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తించి పదవులను అందిస్తుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాహుల్ పలింకార్, నాయకులు నర్సప్ప, సచిన్, లక్ష్మణ్, షేర్ హాలీ, సంజుకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో, దసరా పండుగ ఆత్మీయ సమ్మేళనం

## అలైబలై కార్యక్రమం



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం కేంద్రంలో శ్రీ గురు కృప ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ దసరా పండుగ ఆత్మీయ సమ్మేళనం అలై బలై కార్యక్రమం నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి టీ హరీష్ రావు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ మంజుల జైపాల్ రెడ్డి ,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అల్లం నారాయణ హాజరైనారు. జమ్మి చెట్టుకు హరీష్ రావు పూజ నిర్వహించినారు .హరీష్ రావు మాట్లాడుతూ! చెడు మీద మంచి సాధించడమే విజయదశమి పండుగ. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి చిన్నహం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుచున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటలన్నీ తప్పిందన్నారు. హామీలన్నీ నెరవేర్చలేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదన్నారు. 47% రుణమాఫీ జరిగింది. 53% రుణ మాఫీ జరగలేదు అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అని రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడు అన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకం మాయమైంది అన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. వట్టిపల్లి మండల నాయకులు వీరారెడ్డి, శివాజీ రావు, అశోక్ గౌడ్, వెంకటరెడ్డి ,మధు బుద్ధారెడ్డి, కె.వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ నర్సింలు, రాజు మొదలగు వారు హరీష్ రావుకు స్వాగతం పలికినారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలు......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

రాయల్ అండ్ ఫీల్డ్ బైకు ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లం మేఘన (12) తండ్రి ఐలయ్య,8వ తరగతి చదువుకుంటుంది.రోజు లాగే జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలకు వెళ్లే క్రమంలో సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న రాయల్ అండ్ ఫీల్డ్ బైక్ విద్యార్థిని ఢీకొని తలకు బలమైన గాయాలు అయ్యాయి.సమాచారం తెలుసుకున్న తండ్రి హుటాహుటిన కారులో ఆర్విఎం ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడనుండిఅత్యవసర చికిత్స కోసం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు.ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# టీజీఎమ్ఎస్ పాఠశాల/ కళాశాలలో హిందీ బోధకులు కావాలి.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ మోడల్ స్కూల్ /కాలేజీలో హిందీ బోధకులు కావాలని, ప్రిన్సిపల్ మన్య దీన తెలియజేసినారు. హిందీ ఎమ్ఏ బి.ఎడ్ పాస్ అయిన వారు అర్హులు. ఆసక్తి గలవారు 8బి 10బి 20 25 తేదీన ఉదయం10బి00 గంటలకు పాఠశాలకు వచ్చి, ఇంటర్వ్యూ /డెమో ఇచ్చి, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఒక జత జిరక్స్ అప్లై చేయగలరు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము వేతనము చెల్లించబడును. ఉద్యోగము తాత్కాలికము.

# వట్టిపల్లి మండలనూతన తహశిల్దారుగా జంగేశ్వర్ నియామకం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల నూతన తహసిల్దారుగా జంగేశ్వర్ శనివారం నాడు బాధ్యతలు చేపట్టినారు. సుమారు రెండు నెలల క్రితం ఎన్ శ్రీనివాసరావు బదిలీపై వెళ్ళినారు. ఇప్పటివరకు డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్ బాధ్యతలు నిర్వహించినారు. ఎమ్మార్వో జంగేశ్వర్ మాట్లాడుతూ! ఆఫీసు సిబ్బంది సహకారంతో రైతుల పట్ల గల సమస్యలను తీరుస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద షాహెద్ నగర్ గ్రామంలో చేపట్టిన సర్వేను పూర్తి చేస్తామన్నారు. భూ సమస్యలకు చెక్ పెట్టేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జంగేశ్వర్, డిప్యూటీ ఏంఆర్వో చంద్రశేఖర్ ,ఆర్ ఐ రవి సిబ్బంది పాల్గొన్నారు.

# శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆ క్షణం రానే వచ్చింది అద్వితీయ పాదయాత్రకు రాము గురుస్వామి నేతృత్వంలో అడుగులు పడ్డాయి సోమవారం శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ నిర్వహించి తనతో పాటు వచ్చే 30 మంది స్వాములతో వారి బంధుమిత్రులు స్నేహితులు వెంట వచ్చి సంగారెడ్డి చౌరస్తా వరకు వచ్చి వీడ్కోలు పలికారు. సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టిన రాము స్వామి 50 రోజుల్లో శబరిమల చేరు కోనున్నారు. తిరుపతి మీదుగా అరుణాచలం చేరుకొని గిరిప్రద క్షణతో సేలం మీదుగా శబరిమలై చేరుకుంటామని ఆయన తెలిపారు. సంగారెడ్డి గురుస్వాముల మరియు ప్రజల ఆశీస్సులు మాపై ఉండాలని ఈ పాదయాత్ర దిగ్విజయం చేసుకొని రావడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.



## అధికారుల కళ్ళముందే 999 సర్వే

# నంబర్ భూమి దోపిడి...

### ప్రభుత్వ భూములను రక్షించండి... సిపిఎం పార్టీ డిమాండ్....




**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 999 లో సుమారుగా 13 ఎకరాల, 13 గుంటల భూమి రికార్డు ప్రకారం ఉందని సిపిఎం పార్టీ నాయకులు తెలిపారు.ప్రభుత్వ భూమి కబ్జా చేసి అనుమతి లేకుండా రెస్టారెంట్లు, స్పోర్ట్స్ క్లబ్బు ఏర్పాటు చేయడంపై సిపిఎం పార్టీ నాయకులు మండిపడ్డారు.కోట్ల విలువైన భూములపై కన్నేసి రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి రెస్టారెంట్లు, స్పోర్ట్స్ క్లబ్ నిర్వహిస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ... కోట్ల విలువైన ప్రభుత్వ భూములపై దర్జాగా కబ్జాలు, అధికారుల మౌనం ఎందుకు అని ప్రశ్నిస్తున్న నాయకులు, పత్రాలు లేకపోయినా ప్రాపర్టీ తమదే నన్న హక్కు వారికి ఎక్కడిది అని నిలదీస్తున్న సిపిఎం పార్టీ... కబ్జాల వెనుక ఉన్న మాఫియా ఎవరు అని ప్రశ్నిస్తున్న నాయకులు, సర్వే నంబర్ 999 ప్రభుత్వ భూమి అని తెలిసిన కబ్జాలకు పాల్పడుతున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం ఆఫీసులకు పరిమితం అవుతున్నారు.ప్రభుత్వ భూముల్లో రెస్టారెంట్లు, స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసి బై నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్న మాఫియా, ప్రభుత్వ భూములను సామూహిక ప్రయోజనాలకు కోసం అభివృద్ధి చేయడం, అధికారులు విఫలమవుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. రికార్డులో మాత్రం ప్రభుత్వ భూమి నేలపై మాత్రం ప్రైవేటు కబ్జా, కబ్జా వెనుక ఖద్దరు నాయకులు ఆస్తం ఉందని ఆరోపిస్తున్న నాయకులు..ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూముల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూములను రక్షించాలని వారు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పాండురంగారెడ్డి ,జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి రమణయ్య కిషోర్ రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి టికెట్ రేసులో డప్పు శివలత

### టిఆర్ఎస్‌లో విద్యావంతుల మహిళా నాయకురాలి పేరుపై చర్చ వేడెక్కింది

### ఎస్సీ మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో రామచంద్రయ్య కోడలు రంగంలోకి ప్రజాసేవకు అంకితభావం, రాజకీయ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలో కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన డప్పు శివలత వెంకటేష్ టిఆర్ఎస్ పార్టీ తరఫున జెడ్పిటిసి టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి జెడ్పిటిసి స్థానానికి ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడం, ఆమెకు రాజకీయ రంగ ప్రవేశానికి అవకాశం కల్పించింది.

విద్యావంతురాలు ప్రజాసేవ పట్ల ఆసక్తి

డప్పు శివలత ఉన్నత విద్యావంతురాలు. చిన్ననాటి నుంచే ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందించే వ్యక్తిగా పేరుగాంచారు. మహిళా శక్తి, విద్య, గ్రామీణ అభివృద్ధి అంశాలపై ఎల్లప్పుడూ చురుకుగా ఉండే ఆమె, ఈసారి జెడ్పిటిసి స్థాయిలో ప్రజలకు సేవ చేసే అవకాశం కోరుతున్నారు.

రామచంద్రయ్య రాజకీయ అనుభవం

మాజీ వైస్ ఎంపీపీ, లక్ష్మి. మాజీ సర్పంచ్ రామచంద్రయ్యకు స్థానిక రాజకీయాల్లో విశేష అనుభవం ఉంది.

1994లో టిడిపి తరఫున జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా, ప్రజల్లో ఆయనకు మంచి గుర్తింపు ఉంది.

2001లో మునిదేవునిపల్లి సర్పంచ్‌గా విజయం సాధించి అభివృద్ధి పనులకు కృషి చేశారు.

తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన కుటుంబం పార్టీకి అంకితభావంతో పనిచేసింది.

కుటుంబం మొత్తమే ప్రజాసేవలో

గత ఎన్నికల్లో రామచంద్రయ్య సతీమణి లక్ష్మీ ఎంపీటీసీగా గెలిచి వైస్ ఎంపీపీగా పనిచేశారు. ప్రస్తుతం డప్పు శివలత అదే సేవా స్ఫూర్తిని కొనసాగించాలనే సంకల్పంతో రాజకీయ రంగంలో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు.



# ప్రజా సేవకుడిగా పని చేస్తా.....

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**

రాబోయే స్థానిక ఎన్నికల్లో మిరుదొడ్డి గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తానని సాన కృష్ణ సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.ప్రజా సేవకుడిగా అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు.ప్రజల కోసం పరితపించే వారే నిజమైన నాయకులనీ చెప్పారు.మండల కేంద్రం అయినప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో కనీస అవసరాలు లేని దుస్థితి నెలకొందన్నారు.గ్రామంలో అందరికీ

## రాహుల్ గాంధీ ఆదేశాలపై ఓటు చోరీపై సంతకాల సేకరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



బీజేపీ ప్రభుత్వం ఓట్ల చోరీ చేసి గద్దెనెక్కిన తీరును నిరసిస్తూ రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డి నియోజకవర్గ స్థాయిలోను ముఖ్య నాయకులను బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,ఆత్మ కమిటీ ఛైర్మన్ తో సమావేశం నిర్వహించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఈ సమావేశంలో ఓట్ చోరీ పై పోరాటంలో భాగంగా రాహుల్ గాంధీ మద్దతుగా సంతకాల సేకరణ చెయ్యాలని జగ్గారెడ్డి సూచించారు సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రతి గ్రామంలో 100 మంది తో మరియు రెండు మున్సిపాలిటీ లో ప్రతి వార్డులో 100 మందితో సంతకాల సేకరణ చెయ్యాలని తద్వారా ప్రజలకు బీజేపీ పార్టీ దొంగదారిన ప్రభుత్వం లోకి వొచ్చిన విషయం తెలిపేందుకు కృషి చేయాలని తెలిపారు ఈ సంతకాల సేకరణ 12/10/2025 నాటికి ముగించాలని నాయకులకు సూచించిన జగ్గారెడ్డి ఈ పోరాటంలో పార్టీ ఏ కార్యాచరణ ఇచ్చిన ముందుండాలని తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన పూర్వ పాఠశాల భవనంలోనే పోస్టల్ సేవలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పూర్వ ఉన్నత పాఠశాల భవనంలోనే పోస్టల్ సేవలను కొనసాగించడం ఇబ్బందికరంగా మారిందని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రియా పేర్కొన్నారు. గత రెండు నెలలుగా ఇదే భవనంలో పెన్షన్ దారులకు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయగా ప్రస్తుతం మున్సిపాలిటీగా మారడంతో పాఠశాల భవనంలోకి పోస్ట్ ఆఫీస్ మార్చడం జరిగిందన్నారు. కాగా శిథిలావస్థకు చేరిన భవనంలో సమస్యలు ఇబ్బందికరంగా మారాయని వాపోతున్నారు. సరైన విద్యుత్తు లేదని, భవనం వర్షాలకు స్లాబ్ పెచ్చులూడుతూ పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. ప్రతి ఒక్కరికి పోస్టల్ సేవలు అందించేందుకు అధికారులు తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆలయంలో చోరీ.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

వీరభద్ర స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఆలయ అర్చకుడు దూసకంటి వేణు శర్మ, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీని గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి అందులో ఉన్న సుమారు 30 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆలయ పరిసరాలలో మద్యం సేవించి ఆలయంలోకి ప్రవేశించినట్లు ఆలయ ప్రాంగణంలో లభ్యమైన ఖాళీ సీసాల ద్వారా తెలిసినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు వేణు శర్మ స్థానిక మద్దూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వేణు శర్మ ఫిర్యాదు మేరకు మద్దూర్ పోలీసులు క్లూజ్ టీం సభ్యులు ఆలయాన్ని సందర్శించి ఆధారాలు సేకరించారు. గత కొంతకాలంగా ఉమ్మడి మద్దూరు మండలంలో వరుస చోరీలు పెరిగిపోతున్నాయని దొంగతనాలను అరికట్టడంలో స్థానిక పోలీసులు విఫలమవుతున్నారని మండల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి మండలంలో జరిగే వరుస చోరీలను అరికట్టేందుకు పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా పాఠశాల స్నాతకోత్సవం




**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 – 25 పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్ డే) ని నిర్వహించారు .ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రవీంద్ర, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, పాఠశాల పూర్వ ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ వెంకన్న, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశిరెడ్డి మాట్లాడుతూ మన పాఠశాలలో 34 వ స్నాతకోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ పాఠశాల సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ పాఠశాలలో ప్రార్థన వేదిక, డయాస్ షెడ్డును , పాఠశాల గేటు, కిచెన్ షెడ్ పునర్ వ్యవస్థీకరణ వంటి పనులను చేస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేస్తున్నానని తెలియజేశారు. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర మాట్లాడుతూ విద్య వల్లనే మనిషికి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఇది రెండవ కాన్వకేషన్ అని గత సంవత్సరం ఆగస్టు నెలలో కూడా ఈ పాఠశాలలో గ్రాడ్యూ వేషన్ డే ను ఘనంగా నిర్వహించుకున్నామని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని మన జిల్లాలో కూడా రెండు మూడు పాఠశాలల ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందనీ,ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి ఏ కార్యక్రమాలు నిర్వహించిన అది జిల్లా అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. నర్మెట పాఠశాల నంగునూరు మండలంలో రెండవ అత్యధిక ఎన్ రోల్ మెంట్ ఉన్నటువంటి పాఠశాల అని, ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో మన జిల్లాను రాష్ట్రంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగిరెడ్డి దేశిరెడ్డి చేతుల మీదుగా స్నాతకోత్సవం పట్టాలను అందించారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిపి......



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

సిద్దిపేట జిల్లా నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నియామకమైన విజయ్ కుమార్ సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ హైమావతిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. హైద్రాబాద్ వెస్ట్ జోన్ డిసిపి గా పనిచేసి బదిలీపైన జిల్లాకు విచ్చేశారు. ఇక్కడ పనిచేసిన అనూరాధ ఎల్బీనగర్ డిసిపి గా బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో శాంతి భద్రతలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గూర్చి కాసేపు చర్చించి స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని నూతన కమిషనర్ ఆఫ్ పోలీస్ కు సూచించారు.

# సిపి కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**




జిల్లాకు చెందిన జోడు మనోహర్ తండ్రి జోడు రాకేష్, నివాసం ముత్యంపేట, మండలం దౌల్తాబాద్, అతనికి కుడి చేతి లేని విషయం తెలుసుకొన్న పోలీస్ కమిషనర్ అనురాధ సోమవారం రోజున సంబంధిత డాక్టర్లతో మాట్లాడి ఖర్చులు భరించి ఆర్ట్ అఫీషియల్ చేతిని అమర్చే విధంగా ఆర్థిక సహాయం అందజేశారు. బాధితుడు పోలీస్ కమిషనర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. తన కొడుకుకు ఆర్టిఫిషియల్ చేతికి అయ్యే ఖర్చులు భరించిన పోలీస్ కమిషనర్ కు అందుకు సహకరించిన రూరల్ సీఐ శ్రీను కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్బర్ పేట/ భూంపల్లి కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా .....భీమ్ రావు

**అక్బర్ పేట/భూంపల్లి, మేజర్ న్యూస్.......**



అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో భూంపల్లి భీంరావు పోటీచేస్తున్నట్లు సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.నాటి నుండి నేటి వరకు తొలి దశ మలి దశ ప్రజా ఉద్యమాల నుండి పనిచేస్తూ నేటి వరకు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమైనట్లు తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 2019.. సంవత్సరంలో భూంపల్లి గ్రామ సర్పంచ్ గా బక్కి వెంకటయ్య బక్కి భాగ్యలక్ష్మి దంపతుల పైన భూంపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే అంకితమైనట్లు తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని ప్రతి గ్రామాలలో పట్టున్న వ్యక్తిని గుర్తింపు ఉన్న వ్యక్తిని ప్రజలలో ప్రజల పక్షాన ఉంటూ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా కొనసాగుతూ జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట్ స్వామి అండదండలతో దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని చెప్పారు.

## దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు....

**మద్దూరు/మేజర్ న్యూస్...**



గత కొన్ని నెలలుగా ఉమ్మడి మద్దూరు మండలంలో జరుగుతున్న దొంగతనాల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో దసరా సెలవు దినాలలో 9 ల్యాప్టాప్ లు, మూడు కంప్యూటర్లు చోరీ కావడంతో విచారణలో భాగంగా హుస్నాబాద్ ఏసీబీ సదానందం సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ను సందర్శించారు. చోరీకి గురైన లద్నూర్ వీరభద్ర స్వామి ఆలయాన్ని ఏసిపి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని దొంగతనాలను అరికట్టేందుకు పటిష్టమైన నిఘాను పెంచనున్నట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన దొంగలను త్వరలోనే పట్టుకొనున్నట్లు వివరించారు. ఏసీపి వెంట చేర్యాల సిఐ ఎల్ శ్రీను, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ గా విజయ్ కుమార్ సోమవారం రోజున పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి తదనంతరం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అడిషనల్ డీసీపీ సిహెచ్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, గజ్వేల్ ఎసిపి నరసింహులు, హుస్నాబాద్ ఏసీపి సదానందం, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, పోలీస్ అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది అధికారులు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ను కలసి మొక్కలను అందజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అందరూ కలిసి టీం వర్క్ చేయాలన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# మాజీ మంత్రివర్యులు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి..)

సంగారెడ్డి నియోజకవర్గ స్థితి గతులపై చర్చించారు. ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైంది. .. మళ్ళీ BRS ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు తెలిపారు. ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన BRS పార్టీ సిద్ధంగా ఉందని , కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ..కార్యక్రమం లో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ..

# అతిగా వాడితే అనర్థమేనట..!

జీలకర్రను మసాలాగా ఉపయోగిస్తారు. ఇది కేవలం మసాలా దినుసు మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఒక ఔషధ నిధి అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. జీలకర్రను సరైన మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది అనేక అనారోగ్యాలు, వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. జీలకర్ర తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కాబట్టి, జీలకర్ర అతి వినియోగం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో తప్పక తెలుసుకోండి..ప్రతి ఇంట్లోనూ జీలకర్రను తప్పనిసరిగా ఉపయోగిస్తారు. ప్రతి వంటకం పోపులో జీలకర్రను వాడటం వల్ల ఆహారం రుచి మారుతుంది. రుచిని పెంచడమే కాకుండా, జీలకర్రను ఉపయోగించడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆయుర్వేదంలో జీలకర్ర ఒక ముఖ్యమైన ఔషధంగా పరిగణించబడుతుంది. జీలకర్ర చాలా ఉపయోగకరమైన మసాలా దినుసు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం మరియు ఇనుము వంటి ఖనిజాలు కనిపిస్తాయి. జీలకర్రలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు, విటమిన్లు మరియు ఫైబర్ కూడా ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అలాగే, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. అలెర్జీ: జీలకర్ర తినడం వల్ల కొంతమందికి దురద, చర్మంపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. అలాంటి వారు జీలకర్రను తినకూడదు. వారికి జీలకర్ర అంటే అలెర్జీ ఉండవచ్చు.అధిక రక్తంలో చక్కెర తగ్గింపు: జీలకర్రను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. హైపోగ్లైసీమియా లేదా తక్కువ రక్తంలో చక్కెరతో బాధపడేవారు జీలకర్రను తినకూడదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అధికంగా తగ్గిస్తుంది.గర్భస్రావం ప్రమాదం: గర్భిణీ స్త్రీలు పెద్ద పరిమాణంలో జీలకర్రను తినకూడదు. ఇది వారికి సురక్షితం కాకపోవచ్చు.

# నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్






# కీరదోస తింటే కనిపించే మార్పులు

యాంటీఆక్సిడెంట్ రక్షణ పెరుగుతుంది. బీటా కేరోటిన్ వల్ల క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ పొందుతారు. బాడీలో విష వ్యర్థాలు బయటకుపోతాయి. రక్తంలో షుగర్ కంట్రోల్ చేస్తుంది. తక్కువ ఫైబర్ వల్ల డయాబెటిస్ రోగులకు మేలు చేస్తుంది. కీర దోస రుచిగా ఉండదు. కానీ తింటే మంచిదే. తప్పనిసరిగా డాక్టర్ సలహా పాటిస్తూ.. రోజూ ఎంత మోతాదు తినాలో తప్పక తెలుసుకోండి.నెలరోజుల పాటూ కీరదోస తింటే శరీరంలో కనిపించే మార్పులు ఊహించలేరు..! అవేంటంటే తొక్క తీసేసిన కీరదోసకాయ ముక్కలను రోజూ 100 గ్రాముల చొప్పున.. నెలపాటూ తింటే మీ శరీరంలో వచ్చే మార్పులు అద్భుతం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కీరదోసలో



విటమిన్ ఎక్కువగా ఉండటం వల్ల రాత్రి దృష్టి మెరుగవుతుంది. కళ్ళ సమస్యలు చాలావరకు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కీరదోసలో విటమిన్, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొంది, తరచూ వచ్చే జలుబు వంటివి తగ్గుతాయి.చర్మం మెరుగుపడుతుంది. కీరదోసలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ వల్ల మీ చర్మం మెరుగవుతుంది. మీరు యంగ్ లుక్‌లోకి వచ్చేస్తారు. ముసలితనం ఛాయలు తగ్గుతాయి. జీర్ణక్రియ మెరుగవుతుంది: ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి, పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది. కడుపుకి సంబంధించిన చాలా సమస్యలు పోతాయి. బరువు నియంత్రణకు సహాయపడుతుంది: తక్కువ కేలరీలు, ఫైబర్ వల్ల ఆకలి తగ్గి, బరువు తగ్గగలరు. 100 గ్రాముల కీరదోస ముక్కల్లో 26 కేలరీలు ఉంటాయి. రక్తపోటును తగ్గిస్తుంది. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు వల్ల రక్తపోటు (బీపీ) స్థిరంగా ఉంటుంది. హైబీపీ సమస్యలు తగ్గుతాయి. శరీరంలో మంట తగ్గుతుంది. యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాల వల్ల శరీరంలో మంటలు, నొప్పి, సలుపు వంటి సమస్యలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల వల్ల కొలెస్ట్రాల్ తగ్గి, గుండె సంబంధిత సమస్యలు బాగా తగ్గిపోతాయి.రైతు పొలంలో ప్రత్యక్షమైన శేషనాగు.. ఐదు తలలతో విశ్వరూపం..! యాంటీఆక్సిడెంట్ రక్షణ పెరుగుతుంది. బీటా కేరోటిన్ వల్ల క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ పొందుతారు. బాడీలో విష వ్యర్థాలు బయటకుపోతాయి. రక్తంలో షుగర్ కంట్రోల్ చేస్తుంది. తక్కువ ఫైబర్ వల్ల డయాబెటిస్ రోగులకు మేలు చేస్తుంది. కీర దోస రుచిగా ఉండదు. కానీ తింటే మంచిదే. తప్పనిసరిగా డాక్టర్ సలహా పాటిస్తూ.. రోజూ ఎంత మోతాదు తినాలో తప్పక తెలుసుకోండి.

# మామిడి ఆకుల టీ...





– మెదడు ఆరోగ్యానికి బెస్ట్ మెడిసిన్.. ఎలా తాగాలంటే మామిడి ఆకులకు హిందూ మతంలో విశిష్ట స్థానం ఉంది. పండగలు, శుభకార్యాలు, పూజ ఏ సందర్భం అయినా మామిడి ఆకులను గుమ్మాలకు తోరణాలుగా కడతారు. అయితే ఈ మామిడి ఆకులో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. మామిడి ఆకును ఆయుర్వేదంలో, సాంప్రదాయ వైద్యంలో అనేక రకాలుగా ఉపయోగిస్తారు. మామిడి ఆకు టీ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటి? టీ తయారీ విధానం తెలుసుకుందాం. మామిడి ఆకును ఆయుర్వేదంలో అనేక చికిత్సా పద్ధతు లలో భాగంగా ఉపయోగిస్తున్నారు. పురాతన కాలం నుంచి ప్రజలు దీనిని వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా మామిడి ఆకు ఆరోగ్య ప్రయోజనాలపై అనేక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. వాటిలో కొన్ని ఈ ఆకును తినడం వల్ల మెదడు కణాలను తిరిగి పెంచడంలో అనేక విధాలుగా సహాయపడుతుందని చూపించాయి. ఈ విషయంలో మరిన్ని పరిశోధనలు అవసరం.. అయితే వేల సంవత్సరాలుగా ఆయుర్వేదం ఇదే విషయాని వెల్లడిస్తోంది.

మామిడి ఆకులు అందించే ప్రయోజనాలు

మామిడి ఆకులో మాంగిఫెరిన్, కాటెచిన్స్ , క్వెర్సెటిన్ వంటి పాలీఫెనోలిక్ సమ్మేళనాల సమృద్ధిలో ఉన్నాయి. ఈ సమ్మేళనాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ , యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది జ్ఞాపకశక్తి క్షీణత, మానసిక అలసట, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రధాన కారకం. వీటి నుంచి రక్షణ ఇస్తాయి మామిడి ఆకులు . అంతేకాదు ఈ ఆకులలో పుష్కలంగా లభించే మాంగిఫెరిన్, ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా సహజ కవచంగా పనిచేస్తుంది. వీటిల్లో ఉన్న పాలీఫెనోలిక్ సమ్మేళనాల శోథ నిరోధక స్వభావం మెదడులోని మైక్రోఇన్ఫ్లమేషన్‌ను శాంతపరచడంలో సహాయపడుతుంది. మామిడి ఆకులో ఉన్న ఈ లక్షణాలు నాడీ వ్యవస్థ ఆరోగ్యం , పనితీరుకు మద్దతు ఇస్తాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 2024లో ఆరోగ్యంగా ఉన్న పెద్దవారిపై ఒక అధ్యయనం చేశారు. ఇందులో పెద్దలకు 300 మోతాదులో మామిడి ఆకుల టీని ఇచ్చి పరీక్షించారు. ఈ ఫలితం మెదడు పనితీరుపై అద్భుతమైన ప్రభావాన్ని చూపించింది. 2025 అధ్యయనంలో యువకులపై నిర్వహించిన మరో అధ్యయనంలో తక్కువ మోతాదులో మామిడి ఆకు సారం ఇచ్చారు. వీరిలో వేగవంతమైన ప్రాసెసింగ్, మెరుగైన మానసిక వశ్యత, గందరగోళ భావనలు తగ్గాయని తేలింది.మెదడు ఆరోగ్యానికి మించి మామిడి ఆకుల ప్రయోజనాలు మెదడు పని తీరుని పెంచే సామర్థ్యంతో పాటు, సాంప్రదాయ వైద్యం , అభివృద్ధి చెందుతున్న ఆధునిక పరిశోధనలు రెండూ మామిడి ఆకులను శరీరానికి సహజ శక్తి కేంద్రంగా గుర్తించాయి. మధుమేహాన్ని నిర్వహించడానికి ఆయుర్వేదంలో మామిడి ఆకులు చాలా కాలంగా ఉపయోగించబడుతున్నాయి. యాంటీఆక్సిడెంట్లలో దీనిలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను తగ్గించడం, ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెను రక్షించడంలో సహాయ పడతాయి. కొన్ని అధ్యయనాలు మామిడి ఆకుల సారం జీవక్రియను పెంచుతుందని.. శరీర కొవ్వును నిర్వహించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి.మామిడి ఆకుల టీ ఎలా తీసుకోవాలంటే మామిడి ఆకు టీ: కొన్ని తాజా మామిడి ఆకులను నీటిలో మరిగించడం ద్వారా.. సాధ్యమైనంత మంచి ప్రయోజనాలను పొందవచ్చు. టీ తయారు చేయడానికి 4-5 లేత ఆకులను కడిగి, 1.5-2 కప్పుల నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి. మూత పెట్టి మరో 5 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత వడకట్టి, నిమ్మకాయ లేదా తేనె కలిపి వేడిగా తాగండి.మామిడి ఆకుల పొడి: మామిడి ఆకుల పొడిని.. లేదా రసాన్ని.. రసాలతో లేదా గోరువెచ్చని నీటిలో కలుపుకుని తీసుకోవచ్చు.అయితే మామిడి ఆకు టీ లేదా సారాలను మితంగా తీసుకోవడం సురక్షితం. ముఖ్యంగా ఇప్పటికే ఉన్న వైద్యం తీసుకుంటూ మందులు తీసుకుంటున్న వారు ఈ మామిడి ఆకుల టీని తీసుకునే ముందు వైద్య సహాయం తప్పనిసరి.

# లోన్స్ తీసుకునేముందు ఇవి తెలుసుకోండి!

ఒకప్పుడు లోన్ కావాలంటే బ్యాంకుల చుట్టూ తిరగాల్సివచ్చేది. ఇప్పుడు బ్యాంకులే లోన్స్ కావాలా.. అంటూ కస్టమర్ల చుట్టూ తిరుగుతున్నాయి. ముఖ్యంగా రకరకాల ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇన్‌స్టంట్ లోన్స్ అందుబాటులో ఉన్నాయి. కేవలం ఐదు నిముషాల్లో లోన్ అప్రూవ్ అయ్యి అకౌంట్‌లో డబ్బు కూడా పడుతుంది. అయితే ఇలాంటి లోన్స్ మంచివేనా? వీటిని తీసుకునేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. వీలైనంత త్వరగా లోన్ పొందాలనుకునేవాళ్లు ఇన్‌స్టంట్ లోన్స్‌ను ఆశ్రయిస్తుంటారు. పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌తోపాటు పలు యాప్స్ కూడా లోన్స్‌ను అందజేస్తున్నాయి. వీటి ద్వారా లోన్ పొందేముందు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవేంటంటే..ఆర్బీఐ రిజిస్టర్ యాప్స్ ద్వారా లోన్స్ తీసుకునేవాళ్లు ముందు ఆ యాప్ ఏ సంస్థకు చెందినది? యాప్ నమ్మదగినదేనా? అన్న విషయాలు చెక్ చేసుకోవాలి. యాప్ డీటెయిల్స్‌లోకి వెళ్లి లేదా గూగుల్‌లో సెర్చ్ చేసి దాని పేరెంట్ కంపెనీ వివరాలు తెలుసుకోవచ్చు. అలా సంస్థ మంచిదా? కాదా? ఆర్‌బీఐలో రిజిస్టర్ అయ్యిందా? లేదా? వంటి విషయాలు తెలుసుకోవచ్చు. అలాగే లోన్ ఇచ్చే యాప్స్‌ను కేవలం ప్లే స్టోర్ ద్వారా మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలి. టర్మ్స్ అండ్ కండిషన్స్ లోన్ తీసుకునే తొందరలో చాలామంది టర్మ్స్ అండ్ కండిషన్స్ సరిగా చదవరు. దీనివల్ల తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎందుకంటే ట్రెడిషనల్ బ్యాంకులతో పోలిస్తే.. లోన్ యాప్స్‌కు ఉండే టర్మ్స్ అండ్ కండిషన్స్ భిన్నంగా ఉండొచ్చు. రీపేమెంట్స్, వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీ క్లోజర్ ఛార్జీలు, లేట్ పేమెంట్ ఛార్జీలు.. ఇలా కొన్ని రూల్స్ బ్యాంకులకు భిన్నంగా ఉండొచ్చు. కాబట్టి అవన్నీ పూర్తిగా చదివిన తర్వాతే లోన్‌కు అప్లై చేయాలి.కస్టమర్ సర్వీస్ యాప్స్ ద్వారా లోన్స్ తీసుకునేముందు ఆయా సంస్థల కస్టమర్ సర్వీస్ ఎలా ఉందో కూడా చెక్ చేసుకోవాలి. సంబంధిత వెబ్‌సైట్, కస్టమర్ సపోర్ట్ ఉన్నాయో లేవో చూసుకోవాలి. రీపేమెంట్ లేదా డాక్యుమెంటేషన్.. ఇలా లోన్‌కు సంబంధించి ఏదైనా సమస్య వస్తే సంస్థ స్పందిస్తుందో లేదో రివ్యూల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేయాలి.యాప్ పర్మిషన్స్ లోన్ యాప్స్ డౌన్‌లోడ్ చేసిన తర్వాత ఆ యాప్ అడిగే పర్మిషన్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని యాప్‌లు మీ ఫోన్ గ్యాలరీ, కాంటాక్ట్స్, లోకేషన్ కు యాక్సెస్ అడుగుతాయి. అయితే వాటన్నింటికీ యాక్సెస్ ఇవ్వాల్సిన అవసరం లేదు. వీటికి అనుమతి ఇవ్వడం ద్వారా మీ పర్సనల్ డేటా ప్రమాదంలో పడుతుంది. బెదిరింపులు కొన్ని లోన్ యాప్స్ వాళ్లు.. సమయానికి లోన్ చెల్లించకపోతే పదేపదే కాల్స్ చేయడం, బెదిరింపు మెసేజ్‌లు పెట్టడం లేదా మీ కాంటాక్ట్ లిస్టులో ఉన్నవారికి కాల్ చేసి అసభ్యంగా మాట్లాడటం వంటివి చేస్తుంటారు. ఇలాంటప్పుడు మీరు ఆ లోన్స్ యాప్స్ గురించి పోలీస్ కంప్లెయింట్ ఇవ్వొచ్చు.



# బదిలీపై వెళుతున్న సిపి అనురాధ కు ఘనంగా వీడ్కోలు....



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

గత 21 నెలలుగా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన అనురాధ బదిలీ పై వెళుతున్నందున సోమవారం రోజున పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆమెకు పోలీస్ అధికారులు ,సిబ్బంది గజమాలతో మరియు మెమెంటో శాలువతో పోలీస్ కమిషనర్ అనురాధను ఘనంగా సన్మానించారు.అనంతరం అనుభూతిని ఆనందాన్ని వ్యక్తపరిచి పూలు చల్లుతూ వారి యొక్క అభిమానాన్ని తెలియపరిచారు.ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ సిద్దిపేటలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని ఎప్పుడు కూడా మరువను అని తెలిపారు, అధికారులు సిబ్బంది సమిష్టిగా పనిచేసే ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. 21 నెలల పాటు తనతో సమన్వయంతో సమిష్టిగా ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.

# దాడిలో యువకుడు మృతి....



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

గొడవలో ఒకరిపై దాడి చేయగా యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్ పల్లి గ్రామ పరిధిలోని ఏడుపాయలలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు... మృతుడు నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్(35) టైర్ పంక్చర్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఇతని సోదరి సుల్తానా ఏడుపాయల వద్ద చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు.సుల్తానా దుకాణం పక్కన నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి విఠల్ సైతం చికెన్ షాప్ నిర్వహిస్తున్నారు.కాగా గత కొన్ని రోజులుగా విఠల్ కు వీరితో దుకాణం గిరాకీ విషయంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో సుల్తానా, మహబూబ్ భార్య రేష్మా దుకాణంలో ఉండగా విఠల్, రాజమణి, యాదగిరి, మహేష్ లు దుకాణం వద్దకు వచ్చి సుల్తానతో గొడవ పడుతున్నారు.దీంతో రేష్మా మహబూబ్ కి ఫోన్ చేసి విషయం తెలిపింది.విషయం తెలుసుకున్న మహబూబ్ అక్కడికి చేరుకోగానే విఠల్ తన భార్య రాజమణి, కొడుకులు యాదగిరి, మహేష్ లు మహబూబ్ పై చేతులతో దాడి చేశారు.కింద పడేసి ఛాతిపై గుద్దుతూ తన్నారు.అడ్డుకోబోయిన వారిని సైతం కొట్టారు.గాయాలైన మహబూబ్ ను చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని చెప్పారు.తన భర్త మృతికి కారణమైన నలుగురిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రేష్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా అమ్మవారి పల్లకి సేవ

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా సోమవారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.



# న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా న్యాయవాదుల (ఆత్మీయ సమ్మేళనం) అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్క న్యాయవాదికి ప్రతి ఒక్కరికి అన్ని విజయాలు కలగాలని ఆ దుర్గామాత అని వేడుకున్నారని తెలిపారు అదే విధంగా ప్రతి ఒక్కరికి ఆ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని కూడా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారితో పాటు ప్రధాన కార్యదర్శి మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు మంజుల రెడ్డి, శ్రీకాంత్, బుచ్చయ్య, సుభాష్ చందర్, నరసింహ, మాణిక్ రెడ్డి, రాములు, భాస్కర్, దత్తాత్రి లతో పాటు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది

# సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగ్రవాల్ అన్నారు.సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు మరియు జోనల్ అధికారులకు చివరి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కావడానికి ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే ఉందని నామినేషన్ల స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు పూర్తయ్య వరకు ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రీటర్నింగ్ అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలు చాలా ముఖ్యమైనవి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే రెండు విడుతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు . ఈ చివరి విడత శిక్షణలో ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకొని, రిటర్నింగ్ అధికారుల కరదీపికను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకుని నామినేషన్ల ప్రక్రియను మొదలుకొని కౌంటింగ్ వరకు ఏ చిన్న తప్పు కూడా జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ కంట్రోల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ల సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థితో కలిపి ముగ్గురు మాత్రమే రావడానికి అవకాశం ఉందని, ఒక వాహనం మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. స్థానిక పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి పోలీస్ బందోబస్తును సరి చూసుకోవాలని అన్నారు. ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిబంధనలను తెలియజేయాలని సూచించారు. ఎన్నికలను సాఫ్ట్ గా నిర్వహించేందుకు నియమించిన నిఘా బృందాలతో సమన్వయం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమేష్, డిపిఓ దేవకీదేవి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

